క్లుప్తంగా

ఎల్‌వోసీ అందజేత


ఎల్‌వోసీ అందజేస్తున్న మంత్రి ఈశ్వర్

జగిత్యాల/వెల్గటూర్: ఎండపల్లి మండలం గొడిశెలపేట గ్రామానికి చెందిన లచ్చయ్య అనారోగ్యానికి గురికాగా మెరుగైన వైద్యం కోసం సీఎం సహాయనిధి నుంచి రూ.75 వేల ఎల్‌వోసీని మంత్రి కొప్పుల ఈశ్వర్ అందజేశారు. ఈ సందర్భంగా మంత్రికి కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.

సన్మానం


రమేశ్‌గౌడ్‌ను సన్మానిస్తున్న గీత కార్మికసంఘం నాయకులు

కథలాపూర్: మండలంలోని బొమ్మెనలో బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు యాగండ్ల రమేశ్‌గౌడ్‌ను గీత కార్మిక సంఘం ఆధ్వర్యంలో శనివారం ఘనంగా సన్మానించారు. పోతారం గ్రామానికి చెందిన రమేశ్‌గౌడ్ జిల్లా అధ్యక్షుడిగా ఎన్నికవడం ఆనందంగా ఉందని, గీత కార్మికుల సంక్షేమానికి, బీసీల సంక్షేమానికి మరింత కృషి చేయాలని సంఘం సభ్యులు ఆకాంక్షించారు. కార్యక్రమంలో గౌడ సంఘం అధ్యక్షుడు కొడిమ్యాల భూమాగౌడ్, యూత్ అధ్యక్షుడు బావరాజు, ప్రసాద్, రనీశ్ తదితరులు పాల్గొన్నారు.

ఆర్‌ఎంపీ యూనియన్ డివిజన్ అధ్యక్షుడిగా అశోక్


అశోక్

కథలాపూర్: మండలంలోని పోసానిపేట గ్రామానికి చెందిన బత్తుల అశోక్ ఆర్‌ఎంపీ, పీఎంపీ యూనియన్ కోరుట్ల డివిజన్ అధ్యక్షుడిగా ఎన్నికైనట్లు జిల్లా ప్రతినిధులు శనివారం తెలిపారు. డివిజన్ కార్యదర్శిగా బింగి శ్రీనివాస్, కోశాధికారిగా దాసరి కృష్ణ ఎన్నికయ్యారన్నారు. అనంతరం నూతన కమిటీ సభ్యులను జిల్లా అధ్యక్షుడు అయిల్నేని రాజేశ్వర్‌రెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంట్ సందుపట్ల రాజేశం, బ్యాగరి నర్సింలు శాలువాతో సన్మానించారు.

బ్యాగులు, నోట్‌బుక్కుల పంపిణీ



ధర్మపురి : మండలంలోని నాగారం ఉపసర్పంచ్ కూరగాయల సంతోష్ కూతురు శ్రీనిత జన్మదినం సందర్భంగా శనివారం ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు బ్యాగులు, నోట్‌బుక్‌లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో సర్పంచ్ రూపు సత్తమ్మ, వైస్ ఎంపీపీ మహిపాల్‌రెడ్డి, ఉపాధ్యాయులు మెరుగు రమేశ్, తదితరులున్నారు.

వర్షానికి నేలకూలిన చెట్టు



మేడిపల్లి: మండలవ్యాప్తంగా కురుస్తున్న వర్షాలతో మండలకేంద్రంలో జాతీయ రహదారిపై భారీవృక్షం నేలకూలింది. జేసీబీ సాయంతో తొలగించి వాహనాల రాకపోకలు పునఃరుద్ధరించారు. కొండాపూర్ –విలయతాబాద్ వెళ్లే రోడ్డుపై వరద ప్రవహించడంతో రాకపోకలకు అంతరాయం ఏర్పడింది. అంబులెన్స్ వెళ్లేందుకు వీలు లేకపోవడంతో అనారోగ్యంతో బాధపడుతున్న చిన్నారిని గ్రామస్తులు రోడ్డు దాటించారు.

భీమారం మండలంలో..

భీమారం మండలంలో కమ్మరిపేట నుంచి వెంకట్రావుపేట వెళ్లే రోడ్డు కోతకు గురైంది. మేడిపెల్లి నుంచి కొండాపూర్ వెళ్లే రోడ్డు నుంచి వరద ప్రవాహంతో కొద్దిసేపు రాకపోకలకు అంతరాయం ఏర్పడింది. పంటపొలాలు దెబ్బతిన్నాయి.

రేచపల్లి డీలర్‌పై 6ఏ కేసు

సారంగాపూర్(జగిత్యాల): రేచపల్లిలోని రేషన్ డీలర్ అజ్మీరా శారదకు చెందిన దుకాణంపై సివిల్ సప్లై అధికారులు శనివారం దాడులు నిర్వహించి 6ఏ కేసు నమోదు చేశారు. దుకాణంలో తనిఖీలు నిర్వహించి రికార్డులు పరిశీలించగా 48.73 క్వింటాళ్ల బియ్యం వ్యత్యాసం వచ్చాయి. దీంతో రేషన్ డీలర్‌పై 6ఏ కేసు నమోదు చేసినట్లు ఫుడ్‌ఇన్‌స్పెక్టర్ మహేశ్వర్‌రావు తెలిపారు.

నిద్దరోతున్న నిఘా నేత్రం

- నిర్వహణ లేక పనిచేయని సీసీ కెమెరాలు
- నేరాల నియంత్రణలో కీలకం
- పట్టించుకోని అధికారులు, ప్రజాప్రతినిధులు


బస్టాండ్ కూడలి వద్ద పనిచేయని సీసీ కెమెరా


మండలకేంద్రంలోని ప్రధాన కూడలి వద్ద లేని సీసీ కెమెరాలు

కథలాపూర్: ఒక సీసీ కెమెరా వందమంది పోలీసులతో సమానమనేది అందరికి తెలుసు. ఎన్నో అంతు చిక్కని కేసులను ఈ సీసీ కెమెరా ఫుటేజీలతో పరిష్కరించిన సందర్భాలున్నాయి. నేరం తమది కాదంటూ తప్పించుకునే దోషులను పట్టిస్తున్నాయి. ఎన్నో ఘటనలకు ప్రత్యక్షసాక్షిగా నిలుస్తోందనేది వాస్తవం. తప్పులు, చోరీలు నేరాలు జరగకుండా నిరంతరం కాపలా కాసేవి సీసీ కెమెరాలు మాత్రమే. దాతల సహకారంతో గ్రామాల్లో ఏర్పాటు చేసిన సీసీ కెమెరాల నిర్వహణ సరిగా లేకపోవడంతో అవి పనిచేయక కథలాపూర్, మేడిపెల్లి, బీమారం మండలాల్లోని పలు సంఘటనల్లో వాస్తవాలు తెలియడం లేదని వాపోతున్నారు.

గతంలో ఊరూరా సీసీ కెమెరాలు..

కథలాపూర్ మండలంలో 19 గ్రామాలు, మేడిపెల్లి, బీమారం మండలాల్లో 25 గ్రామాలున్నాయి. ఆయా గ్రామాల్లో నాలుగేళ్ల క్రితం పోలీస్ శాఖ ప్రోత్సాహం .. దాతల సహకారంతో గ్రామాల్లో సీసీ కెమెరాలు ఏర్పాటు చేశారు. ఆయా గ్రామాల సీసీ కెమెరాలు పోలీస్‌స్టేషన్‌కు అనుసంధానంగా ఉండేది. మండలంలో ఎక్కడ ఏం జరిగినా.. తెలిసిపోయేది.. తర్వాత సీసీ కెమెరాల నిర్వహణను సరిగా పట్టించుకోకపోవడంతో అవి పని చేయడం లేదు. పలు గ్రామాల్లో అక్రమ వ్యాపారాలు చేసేవారికి సీసీ కెమెరాలు అడ్డుగా ఉన్నాయని పనిచేయకుండా చేశారనే విమర్శలున్నాయి. అధికారులు సీసీ కెమెరాల పనితీరును ఎప్పటికప్పుడు పరిశీలించి మరమ్మతులు చేయించాల్సి ఉండగా.. వారు కూడా పట్టించుకోక అవి పాడయ్యాయి.

సంఘటనలు జరిగాక వాస్తవాలు వెలుగులోకి రానివెన్నో...?

కథలాపూర్‌కు చెందిన మల్లేశం యాదవ్ ట్రాక్టర్‌ను నెల క్రితం దొంగలు ఎత్తుకెళ్లారు. బాధితుడు అప్పట్లో పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఇప్పటి వరూ ఆచూకీ దొరకలేదు. ఈ నెల 12న బీమారం మండలం మన్నెగూడెంలో 20 నెలల పాపను దొంగలు కిడ్నాప్ చేసే ప్రయత్నం చేయగా.. తల్లి అరవడంతో పాపను కొద్దిదూరంలో వదిలి వెళ్లారు. కిడ్నాప్ ప్రయత్నించిన వ్యక్తులు ఎవరనేది తెలియలేదు. మేడిపెల్లి మండలం కల్వకోట, బీమారం మండలం మన్నెగూడెం, బీమారం, ఒడ్యాడు గ్రామాల శివారులో దొంగలు విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్లను ఎత్తుకెళ్లారు. సీసీ కెమెరాలు ఉంటే దొంగల ఆచూకీ తెలిసేదని ప్రజలు అంటున్నారు. ఇలా కథలాపూర్, మేడిపెల్లి, బీమారం మండలాల్లో పలు ప్రమాదాలు, చోరీలు జరిగినప్పటికీ సీసీ కెమెరాలు లేకపోవడం.. కొన్ని చోట్ల ఉన్న అవి పనిచేయకపోవడంతో వాస్తవాలు తెలియడంలేదని ప్రజలు భావిస్తున్నారు. ప్రజాప్రతినిధులు, అధికారులు దృష్టిసారించి సీసీ కెమెరాలను మరమ్మతులు చేయించాలని, లేదా కొత్త సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని మూడు మండలాల ప్రజలు కోరుతున్నారు.

ఏర్పాటు చేయాలి



గ్రామాల్లో ప్రధాన రహదారుల్లో, కూడళ్ల వద్ద సీసీ కెమెరాలు ఏర్పాటు చేస్తే నేరాలను నియంత్రించవచ్చు. సీసీ కెమెరాలు ఉంటే దొంగతనాలకు పాల్పడేవారిని, ప్రమాదాలకు కారణమైన వారిని గుర్తింవచ్చు. ఇప్పటికైనా అధికారులు స్పందించి గ్రామాల్లో సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలి.

– తాలుక మల్లేశ్, కథలాపూర్

బాధ్యతగా భావించాలి



సీసీ కెమెరాలు ఉంటే ఎన్నికల్లో అల్లర్లు జరిగే అవకాశాలు తక్కువగా ఉంటాయి. గ్రామాల్లో దొంగతనాలు జరిగితే దొంగలను త్వరగా గుర్తించవచ్చు. సీసీ కెమెరాలు ఉండటం వల్ల వివాదాలు జరిగినప్పుడు అన్యాయం, న్యాయం త్వరగా తెలిసిపోతుంది. సీసీ కెమెరాల ఏర్పాటు ప్రజాప్రతినిధులు, అధికారులు బాధ్యతగా భావించాలి.

– కాశవత్తుల లక్ష్మీరాజం, ఎంఎస్‌పీ నాయకుడు

కెమెరాలు బిగించుకోవాలి



గ్రామాల్లో దుకాణాల యజమానులు సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలి. గ్రామాల్లో కూడళ్లు, గ్రామ శివారుల్లో సీసీ కెమెరాల ఏర్పాటు గురించి ప్రజాప్రతినిధులు, నాయకులతో సమావేశం ఏర్పాటు చేసి వారి సహకారంతో ఏర్పాటు ఏర్పాటు చేయించేలా చర్యలు తీసుకుంటాం.

– కిరణ్‌కుమార్, ఎస్సై, కథలాపూర్

పారదర్శకంగా 'గృహలక్ష్మి' సర్వే


పెగడపల్లిలో సర్వే చేస్తున్న అధికారులు

పెగడపల్లి: మండలంలో గృహలక్ష్మి దరఖాస్తుల సర్వే పారదర్శకంగా నిర్వహించినట్లు ఎంపీడీవో పుల్లయ్య పేర్కొన్నారు. మండలవ్యాప్తంగా 23 గ్రామాల నుంచి మొత్తం 1256 మంది దరఖాస్తులు వచ్చినట్లు తెలిపారు. దరఖాస్తుల పరిశీలన అనంతరం ఆన్‌లైన్‌లో నమోదు చేసి ఉన్నతాధికారులకు నివేదిస్తామని చెప్పారు. ఇంతకు 'గృహలక్ష్మి' ఎవరిని వరిస్తుందోనని ఆశావహులు ఎదురుచూస్తున్నారు. లబ్ధిదారుల ఎంపిక పారదర్శకంగా ఉంటుందని అధికారులు చెబుతున్నా మండలానికి 370 వరకు ఇళ్లు కేటాయిస్తుండటంతో 1256 దరఖాస్తులు రావడంతో పైరవీ ఉంటేనే గృహలక్ష్మి కనికరిస్తుందా..అనే చర్చ జరుగుతోంది.

చింతకుంట, దూలూర్‌లో..

కథలాపూర్: మండలంలోని చింతకుంట, దూలూర్ గ్రామాల్లో అధికారులు గృహలక్ష్మిపై సర్వే చేపట్టారు. రెండు గ్రామాల్లో సుమారు 230 మంది దరఖాస్తుదారుల చేసుకోగా వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఎంపీడీవో జనార్ధన్, ఏపీఎం నరహరి, ఆర్‌ఐ నాగేశ్, రాజన్న తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థుల సమస్యలు పట్టించుకోరా ?


మాట్లాడుతున్న నాగరాజు

మల్లాపూర్ : మోడల్ స్కూల్‌లోని హాస్టల్‌లో విద్యార్థుల సమస్యలను అధికారులు పట్టించుకోరా అని బీజేవైఎం మండల అధ్యక్షుడు పందిరి నాగరాజు అన్నారు. శనివారం మండలకేంద్రంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. పాఠశాలలోని హాస్టల్‌లో కనీస సౌకర్యాలు లేవని విద్యార్థినులు ఆందోళన చేస్తున్నా పట్టించుకోవడం లేదన్నారు. కేజీ టూ పీజీ ఉత్తమాటగానే మిగిలిపోయిందని, సంక్షేమ వసతి గృహాలు, మోడల్ హాస్టళ్లు సంక్షోభ గృహాలుగా మారాయన్నారు. మెనూ ప్రకారం భోజనం పెట్టకుండా విద్యార్థులను ఇబ్బందులకు గురిచేస్తున్నారన్నారు. ఎమ్మెల్యే, కలెక్టర్ తక్షణమే స్పందించి మోడల్ స్కూల్‌లోని హాస్టల్ సమస్యలను పరిష్కరించాలన్నారు. విద్యార్థినులకు అన్నివసతులు కల్పించి అవసరమైన సిబ్బందిని నియమించి భద్రతకు కల్పించాలని డిమాండ్ చేశారు. సమావేశంలో బీజేపీ, బీజేవైఎం నాయకులు పాల్గొన్నారు.

ఉద్యోగ, ఉపాధ్యాయుల వివరాల సేకరణ


ఓటింగ్ విధానంపై అవగాహన కల్పిస్తున్న ఉద్యోగులు (ఫైల్)

గొల్లపల్లి: రానున్న శాసనసభ ఎన్నికల నిర్వహణకు ఉద్యోగ, ఉపాధ్యాయుల వివరాలను సేకరించే ప్రక్రియ జిల్లాలో ప్రారంభించారు. కలెక్టర్ ఆదేశాల మేరకు సంబంధిత నోడల్ అధికారులు ఇప్పటికే అన్నిశాఖల ఉద్యోగ, ఉపాధ్యాయుల వివరాలను ఇవ్వాలని ఆదేశాలు జారీచేయడంతో ఆయాశాఖల అధికారులు సమాచారం సేకరించే ప్రక్రియను వేగవంతం చేశారు. పోలింగ్ కేంద్రాల వారీగా కేటాయింపుతో పాటు నియోజకవర్గాల వివరాలు సేకరిస్తున్నారు.

పకడ్బందీగా ప్రక్రియ..

ఉద్యోగ ఉపాధ్యాయుల వివరాల సేకరణ దాదాపు పూర్తి కావచ్చినట్లు తెలుస్తోంది. ప్రక్రియలో విద్యాశాఖ నుంచి దాదాపు 3,300 మందిని ఎంపికచేసినట్లు సమాచారం. ఓటింగ్ శాతం పెంచేందుకు ఈవీఎంలు, వీవీప్యాట్లు తదితర అంశాలపై అవగాహన కార్యక్రమాలు ఏర్పాట్లు చేశారు. గ్రామాల వారీగా అవగాహన సదస్సులు నిర్వహిస్తున్నారు. జిల్లాలో పనిచేస్తున్న ఉద్యోగ, ఉపాధ్యాయుల వివరాలను 45 అంశాలతో కూడిన ప్రత్యేక ఫార్మాట్‌లో అప్‌లోడ్ చేస్తున్నారు. గతంలో జరిగిన ఎన్నికల్లో వ్యక్తిగత వివరాలు సేకరించలేదని ఉపాధ్యాయులు పేర్కొన్నారు.

వివరాలు సేకరిస్తున్నాం

జిల్లాలో ఉపాధ్యాయులు, సిబ్బంది మొత్తం 5,500 మందిని ఎంపిక చేసి సమాచారం సేకరిస్తున్నాం. ఎన్నికల్లో సిబ్బంది నియామకం కోసం కలెక్టర్‌కు నివేదిక అందిస్తాం. మొత్తం 45 అంశాల్లో సమాచారం సేకరించాం. ఎన్నికల సంఘం ఆదేశం మేరకు ప్రక్రియ కొనసాగుతోంది.

– జగన్మోహన్ రెడ్డి, జిల్లా విద్యాధికారి

ఫొటోగ్రాఫర్లను కళాకారులుగా గుర్తించాలి


కేక్ కట్ చేస్తున్న ఫొటోగ్రాఫర్లు


ఫొటో గ్రాఫర్లను సన్మానిస్తున్న నాయకులు

మల్యాల: ప్రభుత్వ పథకాలను ఫొటోల ద్వారా క్షేత్రస్థాయిలో ప్రజలకు చేరవేస్తున్న ఫొటోగ్రాఫర్లను ప్రభుత్వం కళాకారులుగా గుర్తించాలని మాజీ మండల అధ్యక్షుడు, సీనియర్ ఫొటోగ్రాఫర్లు మండలోజు శ్రీనివాస్, లక్ష్మణ్, గడుగు రవి అన్నారు. ప్రపంచ ఫొటోగ్రఫీ దినోత్సవాన్ని మండలకేంద్రంలో శనివారం ఘనంగా నిర్వహించారు. మండల ఫొటోగ్రాఫర్ల అసోసియేషన్ ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి, స్వీట్లు పంపిణీ చేశారు. మండల ఫొటోగ్రాఫర్ల అసోసియేషన్ అధ్యక్షుడు రాజశేఖర్, ప్రధాన కార్యదర్శి నగేశ్, మాజీ అధ్యక్షులు మండలోజు శ్రీనివాస్, లక్ష్మణ్, గడుగు రవి, సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

పెగడపల్లిలో...

పెగడపల్లి: మండల ఫొటో అండ్ వీడియో గ్రాఫర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మండలకేంద్రంలోని అంబేడ్కర్ కూడలి వద్ద కేక్‌కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. చార్లెస్ డాగురే చిత్రపటానికి పూలమాల వేసి నివాళి అర్పించారు. సభ్యులు జనార్దన్ రెడ్డి, ప్రసాద్, శేఖర్, సురేశ్, గంగారెడ్డి, అఖిల్‌రావు, వలీ పాషా, రామ్, సుధాకర్, కల్యాణ్ పాల్గొన్నారు.

ఇబ్రహీంపట్నంలో...

ఇబ్రహీంపట్నం : మండలకేంద్రంలోని శ్రీ వేంకటేశ్వరస్వామి కల్యాణ మండపంలో ప్రపంచ ఫొటోగ్రఫీ దినోత్సవాన్ని నిర్వహించారు. ఫాదర్ ఆఫ్ ఫొటోగ్రఫీ లూయిస్ డాగెర్రె కు నివాళి అర్పించారు. అనంతరం స్వీట్లను పంపిణీ చేశారు. మండల ఫొటోగ్రాఫర్ల సంఘం అధ్యక్షుడు వల్లకొండ దీపక్, ఉపాధ్యక్షుడు క్యాతం వంశీకృష్ణ, ప్రధాన కార్యదర్శి దాసరి ప్రకాశ్, కోశాధికారి తాటికొండ మహేశ్, సంఘం సభ్యులు పాల్గొన్నారు.

మల్లాపూర్‌లో...

మల్లాపూర్: మండల కేంద్రంలోని శ్రీ వేంకటేశ్వర ఆలయ కల్యాణ మండపంలో మండల కెమెరా క్లబ్ ఆధ్వర్యంలో ప్రపంచ ఫొటోగ్రఫీ దినోత్సవాన్ని నిర్వహించారు. అన్ని గ్రామాలకు చెందిన ఫొటో, వీడియో గ్రాఫర్లు పాల్గొని కేక్ కట్ చేశారు. అనారోగ్యంతో బాధపడుతున్న సీనియర్ ఫొటోగ్రాఫర్ దురిశెట్టి శ్రీనివాస్‌ను పరామర్శించి ఆర్థిక సాయం అందజేశారు. కార్యక్రమంలో కెమెరా క్లబ్ మండల అధ్యక్షుడు వేల్పుల రాజు, ఉపాధ్యక్షుడు సంగ రవి, ప్రధాన కార్యదర్శి దురిశెట్టి అశోక్, కోశాధికారి కొండవత్తిని రాజేశ్, సభ్యులు మిడిదొడ్డి మల్లేశ్, పెంబి మహేశ్, వీర రఘునందన్, తదితరులు పాల్గొన్నారు.

ఉత్తమ ఫొటోగ్రాఫర్లకు సన్మానం

వీవీరావుపేటలో స్థానిక నాయకుల ఆధ్వర్యంలో ఫొటోగ్రాఫర్లు మిడిదొడ్డి మల్లేశ్, పెంబి మహేశ్, మామిడిపెల్లి నాగరాజును ఘనంగా సన్మానించారు. నాయకులు పెనుకుల అశోక్, బిట్ల నరేశ్, మచ్చర్ల దశరెడ్డి, డాక్టర్ శేఖర్, వేముల నరేశ్, తదితరులు పాల్గొన్నారు.

నూతన భవనంలో పూజలు


పూజల్లో పాల్గొన్న ప్రజాప్రతినిధులు

కోరుట్ల రూరల్: మండలంలోని చిన్నమెట్‌పల్లిలో నూతనంగా నిర్మించిన ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘ నూతన భవనంలో శనివారం హోమం, ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో ఎంపీపీ తోట నారాయణ, సర్పంచుల ఫోరం జిల్లా గౌరవ అధ్యక్షుడు దారిశెట్టి రాజేశ్, పీ ఏసీఎస్ చైర్మన్ బండి భూమయ్య, సర్పంచ్ నూతిపెల్లి గంగరాజు, సింగిల్‌విండో డైరక్టర్లు పాల్గొన్నారు.

రేషన్ దుకాణం ప్రారంభించాలి

జగిత్యాల: పట్టణంలోని 8వ వార్డు గోత్రాలకాలనీ ప్రజలకు గతంలో అందుబాటులో ఉన్న చౌకధరల దుకాణాన్ని అదే ప్రాంతంలో ఏర్పాటు చేయాలని అదనపు కలెక్టర్ లతకు ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి శనివారం లేఖ రాశారు. అక్కడి చౌకధరల దుకాణాన్ని ప్రస్తుతం ధరూర్ క్యాంప్‌లో ఏర్పాటు చేశారని, దీంతో కాలనీవాసులు అంతదూరం వెళ్లలేక ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. అధికారులు స్పందించాలని ఆయన కోరారు.

నిత్యావసరాలు అందజేత

మల్లాపూర్ : మండలంలోని మొగిలిపేటలో గ్రామానికి చెందిన న్యావనంది పోచన్న ఇటీవల అనారోగ్యంతో మృతిచెందాడు. ఫ్రెండ్స్ వేల్ఫేర్ ట్రస్ట్ సభ్యులు బాధిత కుటుంబాన్ని పరామర్శించి నెలకు సరిపడా బియ్యం, నిత్యావసర సరుకులను పంపిణీ చేశారు. ట్రస్ట్ అధ్యక్షుడు సుర్గి శ్రీనివాస్ గౌడ్ ఆధ్వర్యంలో చేయూత అందించినట్లు తెలిపారు. నాయకులు ఎండీ. మహబూబ్‌ఖాన్, ఫ్రెండ్స్ వేల్ఫేర్ ట్రస్ట్ సభ్యులు రాంప్రసాద్, రాజుకుమార్, విజయ్, రాజేశ్, తదితరులు పాల్గొన్నారు.

రక్షణ దుస్తుల పంపిణీ

కోరుట్ల రూరల్: మండలంలోని జోగిన్‌పెల్లిలో పారిశుద్ధ్య కార్మికులకు సేఫ్టీ షూ, రక్షణ దుస్తులను సర్పంచ్ దుంపాల నర్సు శనివారం పంపిణీ చేశారు. కార్మికులకు రక్షణ కల్పించేందుకే సేఫ్టీ షూ, రక్షణ దుస్తులు పంపిణీ చేసినట్లు తెలిపారు.

ఓటుహక్కు వినియోగించుకోవాలి

మల్లాపూర్ : అర్హులైన వారు ఓటుహక్కును వినియోగించుకోవాలని తహసీల్దార్ వీర్‌సింగ్ అన్నారు. శనివారం మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో ఏర్పాటు చేసిన బీఎల్‌వోల సమావేశంలో పాల్గొని మాట్లాడారు. గ్రామస్థాయిలో ఓటర్ల జాబితాలో సవరణపై ఇంటింటా సర్వే చేపట్టి నవీకరించాలన్నారు. ప్రజలకు ఏమైనా సందేహాలుంటే నివృత్తి చేయాలని సూచించారు. ప్రజాస్వామ్య పరిరక్షణకు ఓటుహక్కు వజ్రాయుధం వంటిందని అన్నారు. మీసేవ, ఆన్‌లైన్ సెంటర్ల నిర్వాహకులు పకడ్బందీగా ఓటరు వెరిఫికేషన్ చేయాలని ఆదేశించారు. పద్దెనిమిది ఏళ్లు నిండిన యువతీ యువకులు ఓటర్లుగా నమోదు చేసుకోవాలన్నారు. ఆర్‌ఐ సురేశ్, బీఎల్‌వోలు, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

ఎస్సీలను మోసం చేస్తున్న కాంగ్రెస్, బీజేపీ


కోరుట్ల రూరల్: ఎస్సీ వర్గీకరణ విషయంలో కాంగ్రెస్, బీజేపీలు ఎస్సీలను మోసం చేస్తున్నాయని తెలంగాణ ఎమ్మార్పీఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, కల్లూర్ సర్పంచ్ వనతడుపుల అంజయ్య ఆరోపించారు. శనివారం విలేకరులతో మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఎస్సీ వర్గీకరణను సాంకేతికత పేరుతో బిల్లును కొట్టివేయించిందని, మళ్లీ టీపీసీసీ అధ్యక్షుడు వర్గీకరణ చేస్తామని చెప్పడం హాస్యాస్పదంగా ఉందన్నారు. బీజేపీ వందరోజుల్లో ఎస్సీ వర్గీకరణ చేస్తామని చెప్పి రెండోసారి అధికారంలోకి వచ్చి నాలుగేళ్లయినా వర్గీకరణ ఊసే లేదన్నారు. సీఎం కేసీఆర్ ఎస్సీ వర్గీకరణ బిల్లును రెండుసార్లు అసెంబ్లీలో ఏకగ్రీవ తీర్మానం చేసి పార్లమెంటుకు పంపించినా కేంద్రం బిల్లు ప్రవేశపెట్టడం లేదన్నారు. సర్పంచులు నర్సయ్య, గంగరాజు, కౌన్సిలర్ మోర్తాడ్ లక్ష్మీనారాయణ, నాయకులు బాబూరావు, సంజీవ్, మరంపెల్లి భూమయ్య, వినోద్, తుక్కారాం, కల్యాణ్, తదితరులు పాల్గొన్నారు.

సోమేశ్వర కొండపై మొదలుకానున్న 'శ్రావణ' సందడి



మల్లాపూర్: మండలకేంద్రంలోని సోమేశ్వర కొండపై ఆలయంలో శ్రావణమాస సందడి మొదలుకానుంది. ప్రతి సోమవారం కరీంనగర్, నిజామాబాద్, ఆదిలాబాద్ ఉమ్మడి జిల్లాల నుంచి భక్తులు పెద్దఎత్తున తరలివచ్చి స్వామిని దర్శించుకుంటారు. ఇక్కడి ప్రకృతిఅందాలు ఆకట్టుకుంటున్నాయి.

రెయిన్ కోట్లు పంపిణీ


రెయిన్ కోట్లు పంపిణీ చేస్తున్న నాయకులు

కోరుట్ల: పట్టణంలోని నిరుపేదలకు బీఆర్‌ఎస్ మైనార్టీ నాయకుడు వాజిద్ శనివారం రెయిన్ కోట్లు పంపిణీ చేశారు. రోడ్లవెంట వర్షానికి నానుతూ ఇబ్బందులు పడుతున్న నిరుపేదలు, నిస్సహాయులను గుర్తించి వారికి రెయిన్ కోట్లు అందించినట్లు తెలిపారు. మొత్తం 80 మంది రెయిన్ కోట్లు అందించామని పేర్కొన్నారు. కార్యక్రమంలో అజర్, నజీబ్, షకీల్, తదితరులు పాల్గొన్నారు.

మాదిగలకు టికెట్ ఇచ్చే పార్టీకే మద్దతు

- ఎమ్మార్పీఎస్ జిల్లా కన్వీనర్ దూమాల గంగారాం


మాట్లాడుతున్న నాయకులు

మల్యాల(చొప్పదండి): చొప్పదండి నియోజకవర్గంలో మాదిగలు 54వేల మందికిపైగా ఉన్నారని, మాదిగలకు ప్రాధాన్యం ఇవ్వని పార్టీలకు ఓటుతో తగిన గుణపాఠం చెబుతామని ఎమ్మార్పీఎస్ జిల్లా కన్వీనర్ దూమాల గంగారాం హెచ్చరించారు. ఎమ్మార్పీఎస్ మండల కన్వీనర్ నలువాల సంజీవ్ అధ్యక్షతన శనివారం మండల కేంద్రంలో జిల్లా అధ్యక్షుడు దూమాల గంగారాం విలేకరుల సమావేశం మాట్లాడారు. ఏ పార్టీ అయినా మాదిగలకు అసెంబ్లీ టికెట్ ఇవ్వాలన్నారు. జిల్లా కన్వీనర్ సురుగు శ్రీనివాస్, బోనగిరి కిషన్, నలువాల సంజీవ్, ముప్పారపు రవీందర్ పాల్గొన్నారు.

ఓటరుగా నమోదు చేసుకోవాలి



జగిత్యాల: మహిళలు హక్కుల గురించి తెలుసుకోవాలని, పద్దెనిమిదేళ్లు నిండిన ప్రతి ఒక్కరూ ఓటుహక్కు నమోదు చేసుకోవాలని జిల్లా సాధికారిత కో–ఆర్డినేటర్ అశ్విని అన్నారు. శనివారం నర్సింగ్ కళాశాలలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, మహిళలు స్కిల్ డెవలప్‌మెంట్, హక్కులపై అవగాహన కలిగి ఉండాలన్నారు. కార్యక్రమంలో సభ్యులు గౌతమి, హేమశ్రీ పాల్గొన్నారు.